teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 315 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 2 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లు

విపక్షాలు విభేదిస్తున్నా.. పట్టుదల వీడని అధికార పార్టీ

తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ


02




# భూముల వివాదం.. ప్రకంపనలు

ఓవైపు ప్రభుత్వం.. మరోవైపు విద్యార్థులు, ప్రతిపక్షం

గచ్చిబౌలి భూముల ఇష్యూపై హైకోర్టులో పిటిషన్

చర్చనీయాంశంగా మారిన 400 ఎకరాల భూమి

వేలానికి సంబంధించి మొదలైన వివాదం.. ముదురుతోంది

భూములు కాపాడుకుంటాం అంటూ విద్యార్థులు ఆందోళన

### హెచ్‌సీయూ, సర్కార్ మధ్య తారా స్థాయికి చేరిన వివాదం

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదం తెలంగాణలో ప్రకపంనలు రేపుతోంది. రాజకీయం మొత్తం ఈ భూముల చుట్టే తిరుగుతోంది. భూముల వ్యవహారం క్రమంగా రాజకీయ రగడగా మారింది. ఓవైపు ప్రభుత్వం.. మరోవైపు విద్యార్థులు, ప్రతిపక్షం.. ఇరువర్గాల మధ్య వివాదం తారస్థాయిలో చేరింది. భూముల వ్యవహారం ప్రభుత్వం వర్సెస్ ప్రతిపక్షాలుగా మారింది. ఆ భూములు యూనివర్సిటీవి అని విద్యార్థులు, ప్రతిపక్షాలు అంటుంటే.. కాదు.. ప్రభుత్వానివి అని అధికార పక్షం ఎదురుదాడికి దిగింది. భూములను వేలం వేసేందుకు రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయం అగ్గి రాజేసింది. భూముల వేలం ప్రక్రియను విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.




హైదరాబాద్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వేలానికి సంబంధించి మొదలైన వివాదం.. క్రమంగా ముదురుతోంది. భూములు తమవంటే తమవంటూ అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వేర్వేరు వాదనలు మాటల యుద్ధానికి తెరలేపాయి. మ-రోవైపు వర్సీటీ భూములు కాపాడుకుంటాం అంటూ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. విపక్షాలు వారి పోరాటానికి మద్దతు పలికడంతో

మిగతా 2 లో

## రికార్డు స్థాయిలో వసూలైన ఆస్తి పన్ను

గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 121 కోట్లు ఎక్కువ




హైదరాబాద్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ఆర్థిక సంవత్సరంలో, జీహెచ్ఎంసీ పరిధిలో రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూలు అయ్యింది. ఈ ఏడాది 2,038 కోట్లు, 48 లక్షల రూపాయలు

మిగతా 2 లో



## రైల్ రోకో ఘటనలో కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

ఫిర్యాదు చేసిన వ్యక్తికి నోటీసు లివ్వాలని ఆదేశాలు

ఈ మేరకు తదుపరి విచారణను వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సమయంలో నమోదైన రైల్‌రోకో కేసును కొట్టివేయాలని మాజీ సీఎం కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మంగళవారం రైల్ రోకో ఘటనలో కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. 2011 అక్టోబర్ 15న సికింద్రాబాద్‌లో

మిగతా 2 లో


## నక్సలిజాన్ని నిర్మూలించే కార్యక్రమంలో మరో మైలురాయి

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు పరిమితమైనట్లు వెల్లడి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలపై కేంద్రహోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు పరిమితమైనట్లు వెల్లడించారు. దీంతో

మిగతా 2 లో






## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలి

#Say No To Betting Apps

ఆష్ ట్యాగ్‌తో ఆసక్తికర ట్వీట్

ముందు గెలుపు రుచి.. తర్వాత ఓటమి.. ఇదే ఆప్స్ లక్ష్యం

పిలుపునిచ్చిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

## ఎర్రవల్లి ఫాంహౌస్లో ఉమ్మడి జిల్లా నేతలతో కెసిఆర్ భేటీ

వరంగల్లో జరగనున్న బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చ



హైదరాబాద్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో ఆ పార్టీ నేతలు సమావేశం అయ్యారు. గజ్వేల్ లోఎర్రవల్లిలోని ఆయన ఫాంహౌసులో ఉమ్మడి వరంగల్

మిగతా 2 లో




## భారత్‌లో సొంత యూనిట్లు లేవు

ఎలక్ట్రిక్ కార్ల యూనిట్ స్థాపన కథనాలను ఖండించిన బీవైడీ

.. వివరాలు 2లో

## రైతు భరోసా అమలుపై హరీష్ రావు ఆగ్రహం


సోషల్ మీడియా వేదికగా పోస్టు రిలీజ్

నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటే అంటూ విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): రైతు భరోసా అమలుపై మ-రోసారి మాట తప్పిన రేవంత్ వైఖరి పట్ల బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి

మిగతా 2 లో





02

## ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులతో చర్చలు తాత్కాలిక సఫలం

సద్దుమనిగిన అసోసియేషన్, సన్ రైజర్స్ యాజమాన్యం మధ్య వివాదం

## ఎండలతో ఉక్కిరిబిక్కిరి.. లభించనున్న ఉపశమనం

రానున్న ఐదురోజులపాటు వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడి


02




## ఢిల్లీకి బయల్దేరిన టీపీసీసీ చీఫ్ బృందం

బీసీ సంఘాల మహా ధర్నాలో పాల్గొననున్న బృందం

.. వివరాలు 2లో

# భూముల వివాదం.. ప్రకంపనలు

మొదటి పేజీ తరువాయి


పాటు ప్రభుత్వ వైఖరిపై విరుచుకుపడుతున్నాయి. దీంతో రాష్ట్రంలో ప్రస్తుతం కంచ గచ్చిబౌలి భూముల వివాదం హాట్ టాపిక్ గా మారింది. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు.



కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై హెచ్‌సీయూ, తెలంగాణ సర్కార్‌కు మధ్య వివాదం తారా స్థాయికి చేరిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూముల ఇష్యూపై మంగళవారం తాజాగా తెలంగాణ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. ఆ భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కోరుతూ వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని పటిషనర్ తరఫు న్యాయవాది కోరగా నేడు విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే ఆ భూములు మావంటే మావని అటు రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం పరస్పర వాదనకు దిగాయి. భూములను వేలం వేసేందుకు చదును చేసేందుకు ప్రయత్నించగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఇక విపక్ష నాయకులు వారి పోరాటానికి మద్దతుగా ప్రభుత్వంపై మాటల తూటాలు పేల్చుతున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా కంచె గచ్చిబౌలి భూముల వివాదం చర్చనీయాంశంగా మారింది. కాగా, వాస్తవానికి కంచె గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూమిని 2004లో అప్పటి చంద్రబాబు సర్కార్ ఐఎంజీ అనే కంపెనీని కట్టబెట్టింది. ఆ క్రమంలోనే, అనూహ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సీఎంగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఐఎంజీ కంపెనీకి సామర్థ్యం లేదని అదో బోగస్ కంపెనీ అంటూ కంచ గచ్చిబౌలి భూముల కేటాయింపును రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఐఎంజీ కంపెనీ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. 21 ఏళ్ల సుధీర్ఘ వాదోపవాదాల అనంతరం ఆ భూములు ప్రభుత్వానివేనంటూ ఇటీవలే ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. ఈ క్రమంలోనే అవే 400 ఎకరాల భూములను తాజాగా రాష్ట్ర ప్రభుత్వం టీజీఐఐసీకి కేటాయిస్తూ పరిశ్రమల ఏర్పాటుకు విక్రయించాలని నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, తాజాగా ఆ భూములపైనే వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది.

# నక్సలిజాన్ని నిర్మూలించే కార్యక్రమంలో మరో మైలురాయి

మొదటి పేజీ తరువాయి



నక్సలిజాన్ని నిర్మూలించాలనే కార్యక్రమంలో మరో మైలురాయిని చేరుకున్నామన్నారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించుకున్నారని ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతమొందిస్తామని నొక్కి చెప్పారు. ఇకపోతే, హెూంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. నివేదికల ప్రకారం 2015లో ఇవి 35 ఉండగా 2018 నాటికి 30కి తగ్గాయి. 2021 నాటికి 25కు వచ్చాయి. భద్రతా దళాలు చురుగ్గా చేపడుతున్న వరుస దాడుల వల్ల ఇవి 6కు చేరాయి.

**మహిళా మావోయిస్టు హతం**

మరోవైపు, బస్తర్ ప్రాంతంలో సోమవారం మరో ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. కాగా.. ఈ ఏడాది ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 135 మంది మావోయిస్టులు భద్రతా సిబ్బంది కాల్పుల్లో చనిపోయారు. ఇందులో 119 మంది ఒక్క బస్తర్ డివిజన్‌లోనే మరణించినట్లు అధికారులు తెలిపారు. గత శనివారం సుక్మా, బీజాపుర్‌లో జరిగిన రెండు ఘటనల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరో వైపు సోమవారం 50మంది మావోయిస్టులు తాము లొంగిపోతున్నట్లు ప్రకటించారు.

# రైతు భరోసా అమలుపై హరీష్ రావు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి



మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని విమర్శించారు. మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారు. ఏప్రిల్ 1వ తేదీ రానే వచ్చింది. ఇంతవరకూ రైతుభరోసా ఊసేలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయని మండిపడ్డారు. మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదని సీరియస్ అయ్యారు.

ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైందని అన్నారు. రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. దసరా కు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. సంక్రాంతి కి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఉగాదికి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. క్యాలెంటర్లు మారుతున్నాయి కానీ రేవంత్ నోట మాట మాత్రం మారడం లేదని అన్నారు. కొత్త సంవత్సరం రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేదు అనుభవాన్ని మిగిల్చిందని తెలిపారు. నాట్ల సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదని అన్నారు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నాడని మండిపడ్డారు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు. డేట్లు మారుతున్నాయి, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప, రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా నిన్ను బీఆర్ఎస్ పార్టీ వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడిక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది అని అన్నారు.

# రికార్డు స్థాయిలో వసూలైన ఆస్తి పన్ను

మొదటి పేజీ తరువాయి




ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయడం జరిగింది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 121 కోట్లు ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరంలో 1,917 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేయబడింది. ఈ సంవత్సరంలో 19 లక్షల 50 వేల ఆస్తులున్నా, 14 లక్షల 8 వేల మంది ప్రాపర్టీ ఓనర్స్ తమ ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించారు.

**ప్రత్యేకంగా ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్ళు:**

- అత్యధికంగా ఖైరతాబాద్ జోన్ లో 530 కోట్లు ప్రాపర్టీ ట్యాక్స్ వసూలయ్యాయి.
- అతి తక్కువగా చార్మినార్ జోన్ లో 150 కోట్లు వసూలు అయ్యాయి.

**సర్కిళ్ల వారీగా ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లు:**

- శేరిలింగంపల్లి సర్కిల్ లో అత్యధికంగా 288 కోట్లు వసూలు అయ్యాయి.
- ఫలక్ నామా సర్కిల్ లో 12 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయబడ్డాయి.

**2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందస్తు ఆఫర్:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించే వారికి బల్దియా ఏప్రిల్ నెల చివరి వరకు ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించింది. ఈ ఆఫర్ ద్వారా ట్యాక్స్ చెల్లించే వారికి 5 శాతం డిస్కౌంట్ కల్పించబడుతుంది.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలి

## #Say No To Betting Apps




హైదరాబాద్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ఆన్‌లైన్ బెట్టింగ్‌కు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని టీజీఎస్ఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారి, వీసీ సజ్జనార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు SayNoToBettingApps ట్యాగ్‌తో ఆసక్తికర ట్వీట్ చేశారు. ఆన్లైన్ బెట్టింగ్ ముందు మీకు గెలుపు రుచి చూపిస్తుందని, ఆ తర్వాత మిమ్మల్ని ఓడిస్తూనే ఉంటుందని తెలిపారు. గుర్తుపెట్టుకోండి ఓడిపోతున్న కూడా రెట్టించిన ఉత్సాహంతో ఆడించి సొమ్ము చేసుకోవడమే బెట్టింగ్ యాప్ నిర్వాహకుల లక్షణం అని, ఉన్నదంతా ఊడ్చుకుపోయేదాకా ఆడిస్తూనే ఉంటారని పేర్కొన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం ఉండదని, గెలుపు రుచి ఎరకు మంత్రముగ్ధులై జీవితాలను నాశనం చేసుకోకండని వెల్లడించారు. ఈ ఐపీఎల్ మ్యాచులను ఎంజాయ్ చేయండి.. అంతవరకు తప్పులేదని, ఎంటర్టైన్మెంట్ పేరుతో మీ జేబులను గుల్ల చేసుకోకండని సూచించారు.

# ఎండలతో ఉక్కిరిబిక్కిరి.. లభించనున్న ఉపశమనం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): గత కొన్నిరోజులుగా తీవ్ర ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు కాస్త ఉపశమనం లభించనుంది. రాష్ట్రంలో రానున్న ఐదురోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు. రానున్న ఐదు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురియనున్నాయి. భూ ఉపరితలం వేడెక్కడంతోపాటు ద్రోణి ప్రభావం వలన ఈ వర్షాలు కురవనున్నాయని అధికారులు పేర్కొన్నారు. బుధ, గురువారాల్లో ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన పడనుంది. రానున్న రెండు రోజులపాటు రాష్ట్రంలో 40 నుంచి 50 కిమీల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. కాగా వడగండ్ల వాన కురవనున్న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

# పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బావిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు నేడు పార్లమెంటు ముందుకు రాబోతోంది. ఈ బిల్లుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఉభయ సభల ఆమోదం లభించేలా చూసేందుకు అధికార పార్టీ పట్టుదలగా ఉండటం, దీనిని పలు కారణాలతో విపక్షాలు విభేదిస్తున్న క్రమంలో బిల్లును ఈరోజు లోక్‌సభలో ప్రవేశపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. స్పీకర్ దీనిపై చర్చకు 8 గంటలు కేటాయించాలని నిర్ణయించారు. అనంతరం ఓటింగ్ ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ ఎంపీలకు బీజేపీ మూడులైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా బుధవారం నాడు తప్పనిసరిగా సభకు హాజరుకావాలని, రోజంతా ఉండాలని, ప్రభుత్వ వైఖరికి బాసటగా నిలడాలని పార్టీ ఎంపీలను బీజేపీ కోరింది. కాగా, వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు బీఏసీ సమావేశానికి బీజేపీ మంగళవారంనాడు పిలుపునిచ్చారు. బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించాలని బీఏసీలో నిర్ణయించారు. అయితే 12 గంటల సేపు



చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సమావేశం నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి.

**పొడిగించే అవకాశం కూడా ఉంది: రిజిజు**

వక్ఫ్ సవరణ బిల్లు-2024ను బుధవారం నాడు ప్రశ్నోత్తరాల సమయం అనంతరం లోక్‌సభలో ప్రవేశపెడతారని, దీనిపై 8 గంటలసేపు చర్చ జరపాలని బీఏసీ సమావేశం నిర్ణయించిందని, అవసరాన్ని బట్టి సమయం పొడిగించే వీలుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభలో చర్చను తాము కోరుకుంటున్నామని, ప్రతి రాజకీయ పార్టీకి తమ అభిప్రాయాన్ని చెప్పే హక్కు ఉంటుందని, సవరణ బిల్లుపై ఏ పార్టీ ఎలాంటి వైఖరి తీసుకుందో ప్రజలు కూడా తెలుసుకోవాలని అనుకుంటారని చెప్పారు.

# సబర్మతి ఆశ్రమంపై పిటిషన్‌ని కొట్టేసిన సుప్రీంకోర్టు



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమాన్ని రూ.1,200 కోట్లతో ఆధునీకరించాలని గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ మహాత్మాగాంధీ మునిమనవడు తుషార్ గాంధీ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం నాడు కొట్టి వేసింది. రెండున్నరేళ్ల తర్వాత పిటిషన్ వేయడాన్ని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ రాజేష్ బిందాల్‌తో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ప్రతిపాదిత ఆధునికీకరణ వల్ల శతాబ్దాల చరిత్ర ఉన్న పాత ఆశ్రమం టోపోగ్రఫీ దెబ్బతింటుందని, ఇందువల్ల పలు భవనాలను ధ్వంసం చేయడం లేదా పునర్నిర్మాణం చేసే అవకాశాలున్నాయని పిటిషనర్ వాదించారు. అయితే, ప్రస్తుతం ఉన్న ఆశ్రమాన్ని చెక్కుచెదరనీయమని, ఎలాంటి మార్పులు చేయమని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ప్రతిపాదిత ప్రాజెక్టు వల్ల మహాత్మాగాంధీ సిద్ధాంతాలు, ఆదర్శాలను భావితరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని ధర్మానం అభిప్రాయపడింది. తాము అన్ని అంశాలను పరిశీలించామని, అభ్యంతరం పెట్టడానికి ఏమీ లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తుషార్ గాంధీ పిటిషన్‌ను కొట్టివేసింది.

# రైల్ రోకో ఘటనలో కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి

రైల్‌రోకో జరిగిన స్థలంలో కేసీఆర్ లేరని న్యాయవాది తెలిపారు. కేసీఆర్ పిలుపు మేరకే రైల్‌రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయస్థానం రైల్‌రోకో ఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తికి నోటీసులివ్వాలని ఆదేశించింది. ఈ మేరకు తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో భాగంగా 2011 అక్టోబర్ 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో కార్యక్రమం చేపట్టారు. ఆ సమయంలో కేసు నమోదు చేసి పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుపై ప్రజాప్రతినిధుల గతంలో 2024, జూన్ 25న స్టే విధించింది. దీంతో హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా తాజాగా విచారణకు వచ్చింది.

# భారత్‌లో సొంత యనిట్లు లేవు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో తమ ఎలక్ట్రిక్ కార్ల యూనిట్ స్థాపించబోతున్నట్లు మీడియాలో వచ్చిన కథనాలను చైనా ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజ సంస్థ బీవైడీ ఖండించింది. ఈ విషయంలో తామింకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసినట్లు చైనా మీడియా పేర్కొంది. బీవైడీ కొన్నేళ్లుగా భారత్ లో తమ కార్యకలాపాలు సాగిస్తున్నా ఇక్కడ సొంత యనిట్లు లేవు. చైనాలో ఉత్పత్తి చేసి ఇక్కడికి దిగుమతి చేసుకుని విక్రయించడం వల్ల సుంకాల భారం కార్ల అమ్మకాలపై పడుతోంది. దీంతో ఎలక్ట్రిక్ కార్లను ఇక్కడే తయారు చేసేందుకు ప్లాంట్ ఏర్పాటు చేసే విషయంలో తెలంగాణ ప్రభుత్వంలో బీవైడీ గత కొంత కాలంగా సంప్రదింపులు జరుపుతోంది. ఈ క్రమంలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో హైదరాబాద్ సమీపంలో ప్లాంట్ స్థాపించేందుకు బీవైడీ సిద్ధం అయిందని ఇటీవల పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇది కార్యరూపం దాలిస్తే దేశంలోనే ఈ సంస్థకు ఇది తొలి యూనిట్ కాబోతున్నదని స్పష్టం చేశాయి. అయితే ఈ కథనాల్లో వాస్తవం లేదని తాజాగా బీవైడీ స్పష్టం చేసింది. భారతదేశంలో అవకాశాలను అన్వేషిస్తున్నప్పటికీ హైదరాబాద్ లేదా మరెక్కడైనా తయారీ కేంద్రం గురించి ఎటువంటి ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించలేదని క్లారిటీ ఇచ్చింది.

# ఢిల్లీకి బయల్దేరిన టీపీసీసీ చీఫ్ బృందం

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బృందం మంగళవారం ఢిల్లీకి బయల్దేరింది. ఆయనతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖ, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, వాకిటి శ్రీహరి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రకాష్ గౌడ్, ఈర్లపల్లి శంకరయ్య తదితర నేతలు ఉన్నారు. నేడు బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసనసభలో చేసిన చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని ఢిల్లీలో బీసీ సంఘాల ధర్నా చేపట్టారు. జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ సంఘాల మహా ధర్నాలో పీసీసీ చీఫ్, మంత్రులు, బీసీ ఎమ్మెల్యేల బృందం పాల్గొననున్నది. మహాధర్నా అనంతరం కేంద్ర మంత్రులు, జాతీయ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు చట్టానికి మద్దతు తెలపాలని తెలంగాణ మంత్రుల బృందం కోరనుంది. మరోవైపు అంతకు ముందే బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి, ఆప్రెడీ ఢిల్లీ చేరుకున్నారు. ఈ ధర్నాకు రావాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలకు బీసీ సంఘాలు ఆహ్వానం అందించారు. వారి హాజరుపై సందిగ్ధత నెలకొంది.

**ఎర్రవల్లి ఫాంహౌస్లో ఉమ్మడి జిల్లా నేతలతో కెసిఆర్ భేటీ**

జిల్లా నేతలతో కీలక భేటీ నిర్వహించారు. ఏప్రిల్ 27న వరంగల్ లో జరగనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై ప్రధానంగా చర్చించినట్టు సమాచారం. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ఏర్పాట్లు, నిర్వహణ, జన సమీకరణ వంటి అంశాలపై కేసీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు.

# ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులతో చర్చలు తాత్కాలిక సఫలం

హైదరాబాద్, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదం సద్దుమణిగింది. మంగళవారం ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులతో హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్ భేటీ జరిపిన చర్చలు తాత్కాలికంగా సఫలం అయ్యాయి. ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ, బీసీసీఐ మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందాన్ని పాటించాలని ఎస్ఆర్‌హెచ్ ప్రతిపాదించింది. పాత ఒప్పందం ప్రకారమే స్టేడియం సామర్థ్యంలోని 10 శాతం కాంప్లిమెంటరీ పాసులను హెచ్‌సీఏకు కేటాయించనున్నారు. ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించేందుకు ఎస్ఆర్‌హెచ్‌కు పూర్తిగా సహకరిస్తామని హెచ్‌సీఏ హామీ ఇచ్చింది. చర్చల అనంతరం వివాదాలన్నీ ముగిశాయని హెచ్‌సీఏ-ఎస్ఆర్‌హెచ్ ప్రకటించాయి. ఇదిలా ఉండగా ఉచిత పాస్‌ల కోసం సన్ రైజర్స్ హైదరాబాద్ పై హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్ల వేధింపులను సర్కారు సీరియస్‌గా తీసుకున్నది. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ సోమవారం విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కొత్తకోట శ్రీనివాస రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సన్‌రైజర్స్ యాజమాన్యంపై హెచ్సీఏ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు ప్రవర్తనపై ఉన్న అభ్యంతారాలు ఏమిటి? జగన్ ఎందుకు ఆలా వ్యవహరించారు? ఆయన వెనుక బీఆర్ఎస్ లీడర్లు ఉన్నారా? అనే కోణంలో ప్రస్తుతం పోలీసులు విచారణ జరుపుతున్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

**బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్.**




దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్01(తీన్మార్ న్యూస్) : కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖుడు,అంబేద్కర్ గారే తన గురువుగా భావించిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జన్మదిన రోజును ప్రభుత్వం అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం శ్రీనివాస్ సాగర్ కోరారు.ప్రెస్ క్లబ్ భవనం మహబూబ్ నగర్ లో విలేకరులతో మాట్లాడుతూ తన జీవితాన్ని మొత్తం విద్య, అణగారిన వర్గాల కోసం అభ్యున్నతి కోసం కృషిచేసిన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని,భార్య సావిత్రిబాయి తో కలిసి భారత దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన పూలే, తన జీవితాన్ని మొత్తం బహుజనుల కొరకు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.అటువంటి మహానుభావుని జయంతి రోజును ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించి ఆరోజు మె-ుత్తం కార్యక్రమాలు నిర్వహించి అతని గొప్పతనాన్ని అందరికీ తెలియజేసే విధంగా ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.అనంతరం,రిటైర్డ్ డిఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని ఉద్దేశంతో సత్యశోధక్ అనే సంస్థను ఏర్పాటు చేసి అన్ని కులాలను, మతాలను భాగస్వామ్యం చేసి అనగారిన వర్గాల పక్షాన పోరాటం చేసిన మహాయోధుడు అన్నారు. అంతటి మహానుభావుని జన్మదినం రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి భీంపల్లి శ్రీకాంత్,రమేష్ గౌడ్,బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.ఎన్. విజయకుమార్,పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్,కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న,నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బంద్రవల్లి మాజీ సర్పంచ్ మహేష్ గౌడ్,నరహరి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండ్ల రామకృష్ణ



ఆత్మకూర్ ఏప్రిల్ 01 తీన్మార్ న్యూస్: వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మోట్లంపల్లి గ్రామానికి చెందిన గడ్డం పెంటన్న సోమవారం రోజు అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఆత్మకూరు మండలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ పెంటన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పెంటన్న కుటుంబ సభ్యులకు ప్రాకార సానుభూతి తెలిపారు. వీరి వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గడ్డం గోవిందు వెంకటయ్య గడ్డం రాజు తదితరులు ఉన్నారు.

## గ్రూప్ 1 ఫలితాల్లో 22 ర్యాంకు సాధించిన శీలం మేఘ

**అభినందించిన కుటుంబ సభ్యులు**



ములుగు, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ములుగు పట్టణానికి చెందిన శీలం రఘువీర్ శ్రీదేవిల కుమార్తె శీలం మేఘ గ్రూప్ 1 ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ 22, జోనల్ రాంక్ 12 సాధించి మంచి ప్రతిభ చాటడంతో కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ములుగు పట్టణానికి చెందిన మాజీ ఎస్బిహెచ్ సెక్యూరిటీ గార్డ్ దివంగత శీలం పాపారావు, ములుగు గ్రామపంచాయతీ మాజీ ఈవో దివంగత చాతరాజు వెంకటేశ్వర్లు మనమరాలు శీలం మేఘ మంచి ప్రతిభ కనబరిచి ర్యాంక్ సాధించినందుకు ములుగు పట్టణ వాసులతోపాటు ప్రేమనగర్ గ్రామస్తులు అభినందిస్తున్నారు. మేఘ గ్రూప్ వన్ లో మంచి ర్యాంక్ సాధించి ఆ కుటుంబానికి ములుగు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిందని అభినందనలు తెలుపుతున్నారు.

## DSP పోస్ట్ కు అర్హత సాధించిన ప్రవీణ్ కి సన్మానం



ఏటూరునాగారం, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఏటూరునాగారంలో ఆకులవారి ఘనపూర్ కు చెందిన ప్రవీణ్ చిన్నానాడే అమ్మనాన్నలను కోల్పోయ్యాడు అనేక కష్టాలను ఎదురుకొని వాటిని అధిగమించి ఏటూరునాగారంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 10వ వరకు చదువుకున్నాడు ఇంటర్మీడియట్ జాకారం సాంఘిక సంక్షేమ గురుకులా పాఠశాలలో పూర్తి చేసి, బీటెక్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పూర్తి చేశాడు అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ లో చదువుకొని ఇటి వలే గ్రూప్ 1 లో ఎలాంటి రిజర్వేషన్లు ఉపయోగించుకోకుండా, ఓపెన్ కేటగిరీలో 105వ ర్యాంక్ సాధించి డీఎస్పీ పోస్ట్ కు అర్హత సాధించాడు అనేక కష్టాలు, కన్నీళు ఎదురైన ఎక్కడ కూడా నిరాశ పడకుండా, వెనుకడుగు వేయకుండా చదువే ఆయుధంగా మార్చుకొని లక్ష్యం చేరేవరకు పట్టువిడవకుండా చదువుకొని గ్రూప్ 1లో ఓపెన్ కేటగిరిలో 105వ ర్యాంక్ సాధించిన ప్రవీణ్ గారిని ప్రతి ఒక్కరు ఆదర్శనంగా తీసుకొని చదువుతో పేదరికాన్ని నిర్మూలించాలని పేదరికం చదువుకు అడ్డు కాదని సీనియర్ స్వేరో బొట్ల కార్తిక్ అన్నారు. అనంతరం స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంపల్లి రాజు ఆధ్వర్యంలో స్వేరోస్ అందరూ ప్రవీణ్ ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వావిలాల కిషోర్ కుమార్ పడిడేల ప్రభు పడిడెల మహేంధర్ దేపాక సాగర్ వావిలాల సతీష్ మహమ్మద్ యాకుబ్ పాషా వావిలాల రవితేజ మామిడి రాజు చింతం ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం

## సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి



హనుమకొండ, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున హన్మకొండ 62వ డివిజన్ సోమిడి కార్పొరేటర్ జక్కుల రవీందర్ మరియు 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలితో కలిసిలో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మనం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, డివిజన్ అధ్యక్షుడు పలడుగుల ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, మహమ్మద్ అంకుష్, సయ్యద్ రజాలి, బైరబోయిన రమేష్, క్రాంతి భరత్, జక్కుల నవీన్, జయ రావు, బుర్ర బాబు రావు, కాజీపేట తహసిల్దారు భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అద్యక్షుడు రమేష్ తదితరలు పాల్గొన్నారు.

## సామాన్యులకు సన్న బువ్వ



జనగామ జిల్లా, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ధనికులకు లాగానే సామాన్యులకు కూడా కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో సన్న బియ్యం అందిస్తున్నట్లు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లోని శాతాపురం గ్రామంలో శాసన సభ్యురాలు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చౌక దుకాణం ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ నిరు పేదలు కూడా ఉన్న వారిలాగే సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలని గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నేడు లాంఛనంగా పాలకుర్తి నియోజకవర్గం లో ప్రారంభించుకుంటున్నామన్నారు. తమ ప్రభుత్వం పేదోళ్ల ప్రభుత్వమని, నిత్యం వారి గురించే ఆలోచిస్తూ అభివృద్ధి దిశగా కొనసాగుతామన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా వారి కుటుంబాలలో ఆనందం నింపాలనే గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన పథకం అన్నారు. రైతులు సన్న బియ్యం సాగు పెంచాలని ఉద్దేశంతో 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అందువలననే రికార్డు స్థాయిలో వరి పంట వచ్చిందన్నారు. పేదలకు నిలువ నీడ కల్పించాలని నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని మొదటి దశలో రాలేదని నిరుత్సాహపడరాదని అర్హులైన వారికి కూడా రెండవ దశలో తప్పనిసరిగా అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లతోపాటుగా ఈబీసీ వారికి కూడా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. ఈ పథకాన్ని ఏప్రిల్ 14 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే అర్హులైన వారికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు సౌకర్యం కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు 21 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని, త్వరలోనే మిగతా రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తాసిల్దార్ శ్రీనివాసరావు గ్రామ పెద్దలు కృష్ణమూర్తి, వెంకటేష్, శ్రీనివాస్, కొండయ్య, సంతోష్, యాకన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు

**వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ నియోజక వర్గాల్లో ప్రారంభం**



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నల్గొండ జిల్లా హుజూర్ నగర్ లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో వరంగల్ జిల్లా పరిధి లోని వివిధ నియోజక వర్గాల్లో స్థానిక శాసనసభ్యులు ఆయా ప్రాంతాల్లో ప్రారంభించారు. నర్సంపేట నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉగాది రోజున నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మంగళవారం పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం కేంద్రంలోని చౌక ధరల దుకాణం నెం.17 తో పాటు, గీసుగొండ మండలం కేంద్రంలోని చౌక ధరల దుకాణం నెం.24 లో స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఇల్లంద గ్రామం లోని చౌక ధరల దుకాణం నెం.20 యందు స్థానిక శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం కేంద్రరంలో స్థానిక శాసనసభ్యురాలు మామిండ్ల యశస్విని రెడ్డి సన్న బియ్యం పథకాన్ని చౌక ధరల దుకాణంలో ప్రారంభించారు. జిల్లాలో ని 13 మండలాల్లో 509 రేషన్ దుకాణాల ద్వారా 7 లక్షల 94 వేల 87 లబ్ధిదారులకు 5014.541 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వచ్చే మూడు రోజుల్లో ఆయా నియోజకవర్గాల్లోని అన్ని చౌక ధరల దుకాణాల్లో సంబంధిత శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్ డి ఓలు, సివిల్ సప్లై అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో లాంఛనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ



**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలో మంగళవారం లాంఛనంగా ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి రేషన్ కార్డుదారు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 12మండలాల్లో సుమారుగా 200 పైచిలుకు రేషన్ దుకాణాల ద్వారా 2881 క్వింటాల సన్న బియ్యం పంపిణీ జరిగిందని, ఈ బియ్యం పంపిణీ ఈ నెల 5వ తేదీ వరకూ జరుగుతుందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య తెలిపారు. హనుమకొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం గురించి ఎమ్మెల్యేలు ప్రసంగించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని 5వ డివిజన్ రెడ్డి కాలనీ, 57వ డివిజన్ గోకుల్ నగర్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండల కేంద్రాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలతో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

**ఈ పథకం నిరుపేదల కుటుంబలకు ఒక వరం**

**ఎమ్మెల్యే డా. మురళీ నాయక్**



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): నేడు గూడూరు మండలం కేంద్రాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్, ప్రారంభించారు. అనంతరం గూడూరు మండలానికి సంబంధించిన (146) మంది లబ్ధిదారులకు రూ 14,616,936 విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు.
ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు. నియోజకవర్గంలో గూడూరు మండలంలో 30,865 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించాం. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉంటాం. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మేనేజర్ కృష్ణవేణి అధికారులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్**

ములుగు, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను అమ్మడం రాష్ట్ర ప్రభుత్వం సరికాదని వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల నాయకుల పై జరుగుతున్న దాడులను మేము తీవ్రంగా ములుగు జిల్లా కమిటీగా ఖండిస్తున్నాం ఇదెక్కడి అన్యాయమని విద్యార్థులు విద్యార్థి సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తే అక్రమంగా దాడి చేసి కొట్టడం సరికాదని వారు అన్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన అంటే ఇదేనా విద్యార్థులకు ప్రయోగశాలలు కావాలంటే భూములు సరిపోవు కదా విద్యార్థులకు బంగారు భవిష్యత్తును చూపించాల్సిన అవసరం ఉంది కానీ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం సరికాదని వారు అన్నారు. వెంటనే విద్యార్థులపై జరుగుతున్న దాడులను వెనక్కి తీసుకొని సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి అప్పగించి విద్యార్థులకు న్యాయం చేయాలని ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



పరకాల, ఏప్రిల్ 01 (తీన్మార్ న్యూస్): ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకాన్ని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారని,ఏ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, పేదవారి గుండెల్లో ఈ పథకం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు.శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని అని, ప్రతిరోజు పండుగ కావాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని,మత సామరస్యాన్ని కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కులగణన చేసి బీసీ లకు విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక కారణాలు ఆర్థిక అసమానతలు తొలగి అందరూ సమానత్వం ఉండేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను

హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు

ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్1:** హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళుతున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మళ్లీ పేదల ఇండ్ల కూల్చివేతకు బుల్డోజర్లు

హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..

రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం

ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన

కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్, మార్చి31 :** అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

- ఆభూములపై సుప్రీం కోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ఠ
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్, ఏప్రిల్1 :** కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ఠ అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
- తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**సిద్దిపేట, మార్చి 31 :** అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు.

# హైదర్‌గూడ క్వార్టర్స్ వద్ద పోలీసుల మోహరింపు

పలు పార్టీల పిలుపుతో అధికారుల చర్యలు



**హైదరాబాద్, ఏప్రిల్ 1 :** హెచ్‌సీయూకు వెళ్తామని ప్రజాప్రతినిధులు ప్రకటించిన సందర్భంగా హైదర్‌గూడ క్వార్టర్స్ వద్ద పోలీసులు మోహరించారు. మంగళవారం వర్సిటీకి వెళ్లాలని బీజేపీ ఎమ్మెల్యేలు, నేతల బృందం నిర్ణయించింది. హెచ్‌సీయూ భూముల వేలాన్ని బీజేపీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. పలువురు బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే హెచ్‌సీయూ మెయిన్ గేట్ దగ్గర ధర్నాకు సీపీఎం పిలుపునిచ్చింది. 400 ఎకరాల భూమి విషయంలో వివాదం కొనసాగుతోంది. మరోవైపు హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్ద కూడా బలగాలను మోహరించారు. అలాగే హెచ్‌సీయూ భూములపై విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. తరగతుల బహిష్కరణకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. హెచ్‌సీయూ భూముల అమ్మకానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సీయూ వద్ద ఆందోళనకు పిలుపునివ్వగా.. సీపీఐ పార్టీ మాత్రం దీనికి దూరంగా ఉంది. సీపీఐ అనుబంధ విద్యార్థి సంఘాలు అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అలాగే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని బీఆర్ఎస్ పార్టీ కూడా ఖండించింది. కాంగ్రెస్ సర్కార్ ఆచీతూచి వ్యవహరించాలని, ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా రాబోయే తరాలకు ఏం మిగలదని.. దీనిపై సీఎం రేవంత్ పునరాలోచన చేయాలని, వెనక్కి తగ్గాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక బీజేపీ ఆధ్వర్యంలో హైదర్‌గూడ క్వార్టర్స్ నుంచి హెచ్‌సీయూ వద్దకు వెళ్లి నిరసన చేయాలని నిర్ణయించింది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఒక బృందంలా ఏర్పడి హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బయలుదేరి హెచ్‌సీయూ భూముల వద్దకు చేరుకుని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించింది. అయితే ఎమ్మెల్యేలు వెళ్లేందుకు అనుమతి లేదంటూ పోలీసులు పెద్దఎత్తున హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు మోహరించారు. ఇప్పటికే ఆ భూములు ప్రభుత్వానివే అంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. దీనికి సంబంధించి రెండు ప్రకటనలను విడుదల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కార్.. 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను సీఎంవో విడుదల చేసింది. అయితే కంచగచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను రిజిస్ట్రార్ ఖండించారు.

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# హామీల అమలులో రేవంత్ విఫలం

- ఇచ్చిన హామీలపై చిత్తశుద్దిలేని ప్రభుత్వం
- ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్ 1:** రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు-గా మారిందని ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే, అసెంబ్లీలో ప్రకటించినట్లుగానే రైతు భరోసా నిధులు అందించే వరకు బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుంది. ప్రజల్లో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటుందని హరీష్ రావు హెచ్చరించారు.




# సంక్షేమం పేరుతో దివాళా తీయిస్తే ఎలా!

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు.. ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు.. 58 ఏళ్లకే పెన్షన్లు.. రాజకీయ నాయకులకు జీతభత్యాలు.. ఇవన్నీ ఎవరి కోసం.. ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా.. ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ఎపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు.. ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం.. ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే.. అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి.. దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిష్టంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లోఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు,భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయటపడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

# తెలుగు రాష్ట్రాల్లో వడ గాడ్పులు!

## ఈ రెండు నెలలు అత్యధిక ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** దేశంలో ఈసారి ఏప్రిల్ నుంచి జూ న్ వరకు దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాలు మినహా చాలా చోట్ల సాధారణ స్థాయి కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎక్కువ రోజులపాటు- వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ సారి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు- పలు రాష్ట్రాల్లో సాధారణ స్థాయికి మించి 2 నుంచి 4 రోజులపాటు- తీవ్రమైన వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నదని స్పష్టం చేసింది. మంగళవారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకా శముందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గుతాయని ఐఎండీ తెలిపింది. శనివారం ఉత్తరాంధ్రలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ప్రస్తుత వేసవిలో ఏప్రిల్-జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం ఐఎండీ అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో క్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ తెలిపింది. రాబోయే మూడు నెలలపాటు- అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయని తెలిపింది. మామూలుగానే ఎప్రిల్, నెలల్లో వడగాలులు నమోదవుతుంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి తెలిపింది.ఎపిలో దాదాపు అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని ప్రకటించింది. సోమవారం నంద్యాల జిల్లా గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వేడి, ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించనుంది.



# జార్ఖండ్‌లో రెండు గూడ్స్ రైళ్ల ఢీ

## ముగ్గురు లోకో పైలట్లు మృతి

**రాంచీ, ఏప్రిల్ 1:** జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌లో మంగళవారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు గూడ్సు రైళ్లు ఢీకొన్న ఈ ఘటనలో లోకో పైలెట్లు ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో జరిగింది. ఫరక్కా నుంచి లాల్మాటియాకు వెళ్తున్న గూడ్స్ రైలు బర్హైట్‌లో ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ తర్వాత మంటలు చెలరేగి రెండు ఇంజిన్లకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో లోకో పైలెట్లు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో ముగ్గురు సిఐఎస్ఎఫ్ జవాన్లు సైతం గాయపడినట్లు సమాచారం. ఇక ఈ విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

# అత్యాచారం కేసులో మతబోధకుడికి జీవితఖైదు

## దోషిగా తేల్చి శిక్ష విధించిన మొహాలీ కోర్టు

**చండీగఢ్,** ఏప్రిల్ 1: అత్యాచారం కేసులో పంజాబ్‌కు చెందిన ప్రముఖ మతబోధకుడు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు పడింది. అత్యారం తరవాత తప్పించుకున్నాడని అంటున్నారు. చివరు పోలీసులకు చిక్కాడు. 2018లో ఓ యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు గానూ ఇటీవల అతడిని మొహాలీ కోర్టు దోషిగా తేల్చింది. తాజాగా శిక్ష ఖరారు చేస్తూ..బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ఐదుగురిని న్యాయస్థానం నిర్దోషులుగా తేల్చింది. అప్పట్లో ఈ కేసు సంచలనం రేపింది. బాజిందర్ సింగ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని జిరాక్‌పుర్‌కు చెందిన ఓ మహిళ 2018లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. విదేశాలకు తీసుకెళ్తానని ఆశపెట్టి అతడు తనను ఇంటికి ఆహ్వానించాడని బాధితురాలు తెలిపింది. అక్కడ తనపై లైంగిక దాడికి పాల్పడి.. ఆ దృశ్యాలను రికార్డ్ చేశాడని ఆరోపించింది. అతడి డిమాండ్లకు అంగీకరించకపోతే ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బెదిరించినట్లు తెలిపింది. ఆమె ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఇటీవల దిల్లీ ఎయిర్‌పోర్టులో అతడిని అరెస్టు చేశారు. అనంతరం విచారణ జరిపిన కోర్టు.. అతడిని దోషిగా తేల్చి జీవితఖైదు విధించింది. హరియాణాకు చెందిన బాజిందర్ సింగ్ 2012లో మతబోధకుడిగా మారాడు. జలంధర్, మొహాలిలలో ప్రార్థనా మందిరాలు ఏర్పాటు చేశాడు. అనతికాలంలోనే పాపులర్ అయిన సింగ్‌కు సోషల్ మీడియాలోనూ లక్షలాది ఫాలోవర్లు ఏర్పడ్డారు. అయితే, ఇతడిపై గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమార్తెకు నయం చేస్తానని డబ్బులు తీసుకున్నట్లు దిల్లీకి చెందిన దంపతులు 2022లో కేసు పెట్టారు. 2023లో సింగ్‌పై ఆదాయపు పన్ను సోదాలు కూడా చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కపుర్తలాకు చెందిన మరో యువతి అతడిపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ పోలీసులను ఆశ్రయించింది. దీంతో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. మొత్తానికి పోలీసులు అరెస్ట్ చేసి, కేసులు రుజువు చేయడంతో జీవితఖైదు పడింది.

# లిఫ్ట్ ఇస్తామని నమ్మించి..

## జర్మనీ యువతిపై ముగ్గురు యువకుల లైంగికదాడి

## పహాడీ షరీఫ్ పీఎస్‌లో జర్మనీ యువతి ఫిర్యాదు

**హైదరాబాద్, ఏపిల్1 :** రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగిపోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ పుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు.



# కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం

## దేశాన్ని అగాధంలోకి నెడుతున్న విధానాలు

## కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం, విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన పక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు.జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.



# రెహమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**లింగా పూర్ :** లింగా పూర్ మండల కేంద్రానికి చెందిన రెహమాన్ ఫౌండేషన్ సభ్యుడు జాధవ్ మారుతీ తండ్రి జాధవ్ లాలు నాయక్ ఇటీవల మృతి చెందగా దశదిన పెద్దకర్మ (తేర్వి) కార్యక్రమం కోసం మంగళవారం రెహమాన్ ఫౌండేషన్ మండల ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ బృందం సభ్యులు రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ ఆదేశాల మేరకు 9000/- రూపాయల, నిత్యావసర సరుకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాధవ్ సుశీల్, ఆడే సంజీవ్, జాధవ్ గజానంద్, దవనే విశ్వకాంత్, రాథోడ్ కిషన్, రాథోడ్ ధర్మేందర్, రాథోడ్ నరేందర్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు

## 1400 పాయింట్లకు పైగా క్షీణించిన నిఫ్టీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు- క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీ-కి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ- స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీ-వల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీ-వల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను డీలాపడేలా చేశాయి. వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ- షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు- సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6 శాతం వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది.

# ఢిల్లీ ఝుండేవాలన్ ప్రాంతంలో అగ్నిప్రమాదం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 :** ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.నగరంలోని ఝుండేవాలన్ ప్రాంతంలో ఉన్న అనార్కలి భవనంలో మంగళవారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. అపార్ట్ మెంట్ బ్లాక్ 3లోని అనార్కలి కాంప్లెక్స్‌లో మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగినట్లు- తమకు సమాచారం అందిందని అగ్నిమాపక అధికారి ఒకరు తెలిపారు. మంటలు సమీపంలోని డిడిఎ షాపింగ్ కాంప్లెక్స్‌కు వ్యాపించాయని డిసిపి ఎం హర్ష వర్ధన్ తెలిపారు. మంటలు భారీగా ఎగిసి పడటంతో సమీపంలో పార్క్ చేసిన పలు కార్లు దగ్ధమయ్యాయని, మంటలు సమీపంలోని బ్యాంకుకు కూడా వ్యాపించాయని పోలీసులు తెలిపారు. అయితే, ఎటు-వంటి ప్రాణనష్టం జరగలేదని ఆయన అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు- తెలిపారు.

# రేవంత్‌లోనూ కెసిఆర్ అహంకారం...

## భూముల అమ్మకంతోనే పాలన సాగిస్తారా

## మండిపడ్డ ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 1:** తెలంగాణ ప్రభుత్వ భూ విక్రయ విధానంపై ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిపాలన పరిస్థితులను చూస్తుంటే, కేసీఆర్ అహంకారం ఇప్పుడు రేవంత్ రెడ్డిలో కనిపిస్తోందని పాయల్ శంకర్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, నాడు ఎంపీగా ఉన్నప్పుడు 'ప్రభుత్వ భూములు అమ్మకూడదు' అని చెప్పిన రేవంత్ రెడ్డి, నేడు ఏ అధికారంతో భూములను అమ్ముతున్నారని అంటూ నిలదీశారు. వేల ఎకరాల భూములను నాడు కేసీఆర్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, ఇప్పుడు అదే విధానం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోం దని అన్నారు.. రాష్ట్రాన్ని విశ్వనగరంగా అభివృద్ధి చేయాలంటే భూములను అమ్మడం తప్పనిసరని రేవంత్ రెడ్డి భావిస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. ధరణి పేరుతో కేసీఆర్ భూ దోపిడీ చేశాడు. ఇప్పుడు భూమాత పేరుతో కాంగ్రెస్ భూ దందాకు తెరలేపుతోంది. యూనివర్సిటీ భూములు ప్రభుత్వానివే కాకపోతే, అవి ఎవరివి? విద్యా సంస్థలకు సంబంధించిన భూములను అమ్మకానికి పెట్టడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.యూనివర్సిటి భూములపై వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని హెచ్‌సీయూ వెళ్లినప్పుడు పోలీసులు మమ్మల్ని నిర్బంధించడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలా అణిచివేత పాలన సాగిస్తారా?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ భూముల అమ్మకంపై రాజ్యసభలో కూడా ప్రస్తావించాం. భూముల లెక్కలు బయటపెట్టే వరకు బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుంది. ప్రభుత్వం వెంటనే ఈ భూముల విక్రయ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

# రాజకీయ లబ్ది కోసం లేనిపోని ఆరోపణలు

## ప్రభుత్వాన్ని అప్రతిష్ట చేసే యత్నాలు

## బిజెపి, బిఆర్ఎస్ ఉమ్మడిగా కుట్రలు

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శలు



**హైదరాబాద్, ఏప్రిల్ 1:** ఎటువంటి పరిస్థితుల్లోనూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు నష్టం కలిగించే ప్రయత్నం చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోరని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే కుట్ర బీజేపీ, బీఆర్ఎస్ కలసికట్టుగా చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటు-న్నారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందే రాష్ట్రంలో భూములు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం భావిస్తోందని, విద్యార్థులకు ఏమాత్రం నష్టం కలగకుండా ప్రభుత్వ విధానాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పక్కన ఉన్న సర్వే నెంబర్ 25లో గల 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి కోర్టులో పోరాటం చేసి సాధించారని అద్దంకి దయాకర్ తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, న్యాయపరమైన మార్గంలోనే భూమిని రాబట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఈ భూమిని అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ ఈ భూములను వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించాలని చూశారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని అద్దంకి దయాకర్ గుర్తుచేశారు. అందువల్లే ఈ భూమి ఇప్పటికి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, విద్యార్థులకు నష్టం కలగకుండా రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారని తెలిపారు. 1970లలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఐఈ÷ఖ కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించారని అద్దంకి దయాకర్ తెలిపారు. కానీ ఇప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు విద్యార్థుల భావోద్వేగాలను రెచ్చగొట్టి తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ విషయాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. విద్యార్థులను సెంటిమెంట్‌తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రభుత్వంపై నెగటివ్ ప్రచారం చేయడమే వారి లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు బ్యాక్‌గ్రౌండ్‌లో జేసీబీలు, వన్యప్రాణులు ఉన్నట్లు- సోషల్ మీడియాలో కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అద్దంకి దయాకర్ తెలిపారు.

# మయన్మార్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

## 2,719 మంది మృత్యువాత.. 441 మంది గల్లంతు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1 :** మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూపెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ-చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు- దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.

# నేటి నుంచి మధురైలె సిపిఎం మహాసభలు

## వేలాదిగా తరలి వెళ్లిన ఎర్రదండు సభ్యులు

**చెన్నై, ఏప్రిల్ 1:** సిపిఎం 24వ అఖిల భారత మహాసభ బుధవారం తమిళనాడులోని మధురైలో ప్రారంభం కానుంది. అంతకుముందే తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరిని అమరవీరుల స్మారక జాతాలు మంగళవారం మదురైకు చేరుకున్నాయి. అందులో భాగంగానే జాతాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కామ్రేడ్ సింగరవేలర్ స్మారక జాతా చెన్నై నుండి మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగుతోంది. సిపిఎం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె బాలభారతి జాతాకు నాయకత్వం వహిస్తున్నారు. దీనిలో వందలాది మంది కామ్రేడ్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ జాతా ప్రారంభం సందర్భంగా చెన్నై శివార్లలోని తాంబరంలో బహిరంగ సభ జరిగింది. విద్యార్థి అమరవీరులు సోము, సెంబు త్యాగాలను గౌరవించే జాతా తూత్తుకుడి నుండి మధురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగింది. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పి సంపత్ ఈ జాతాకు నాయకత్వం వహించారు. విద్యార్థి సంఘం నేతలు, పార్టీ నాయకుల సమక్షంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కెజి భాస్కరన్‌కు జ్యోతిని అందజేశారు. సేలం జైలు అమరవీరుల స్మారక జాతా సేలం సెంట్రల్ జైలు నుండి ప్రారంభమైంది. 1946లో ఉరితీయబడిన నలుగురు యువ వస్త్ర మిల్లు కార్మికుల జ్ఞాపకార్థం కోయంబత్తూరులోని చిన్నియం పలయం అమరవీరుల జాతా మదురైలోని పార్టీ మహాసభ వేదిక వరకు కొనసాగింది. మాజీ ఎంపి పిఆర్ నటరాజన్ జ్యోతిని అందజేసిన కార్యక్రమంలో వందలాది మంది కామ్రేడ్స్ పాల్గొన్నారు. కోయంబత్తూరు జిల్లా కమిటీ కార్యదర్శి సి పద్మనాభన్, ఇతర నాయకులు హాజరయ్యారు. తిరువయారు యూనియన్ కందియూర్‌లోని వెన్మణి అమరవీరుల స్మారక జాతాకు యూనియన్ కార్యదర్శి ఎ రాజు నాయకత్వం వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చిన్నైతో పాటు పాండియన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

## హనుమంత వాహనంపై విహరించిన స్వామివారు





తిరుపతి, ఏప్రిల్ 1: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు- ప్రాచీన వాఙ్మయం నుండి తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో హనుమద్వాహన సేవను సిరియ తిరువడిగా కీర్తిస్తారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, కొబ్బరినీళ్లు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భారత్- చైనా భాయీభాయీ

## జిన్‌పింగ్ ఆశాభావం

**బీజింగ్,ఏప్రిల్ 1 :** చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్, చీనీ భాయీభాయీ అన్న నినాదాన్ని తెరపైకి తెచ్చారు. ఇరుదేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. భారత్- చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన పరస్పర స్నేహం కోసం చేయిచాచరు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పరస్పర అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు- డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో సైనికుల మధ్య తీవ్ర ఘర్షణతో ఇరు దేశాల మధ్య స్తంభించిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటు-చేసుకోవడం విశేషం. పొరుగు దేశాలు శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్.. కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా పెంచుకొనేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. భారత్- చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి నేటికి 75 ఏళ్లు అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా అధ్యక్షుడు, ప్రధాని.. భారత రాష్ట్రపతి, ప్రధానిలతో అభినందన సందేశాలు ఇచ్చిపుచ్చుకున్నట్లు- మీడియా సమావేశంలో వెల్లడించారు. రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయని, ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నారు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

# పంజాబ్ సూపర్ విక్టరీ..

## లఖ్‌నవూపై సునాయాస విజయం



ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ రెండో విజయం సాధించింది. తొలిపోరులో గుజరాత్ టైటన్స్‌కు షాకిచ్చిన పంజాబ్.. లక్నో వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(69), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(52 నాటౌట్ : 34 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు), ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహల్ వధేరా(43 నాటౌట్ : 25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) ధనాధన్ ఆడారు. వీరిద్దరి మెరుపులతో లక్నోపై 8 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది పంజాబ్. 16.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఏకపక్ష పోరులో లక్నోపై 8 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసి నాలుగు పాయింట్లు ఖాతాలో వేసుకుంది పంజాబ్. ఐపీఎల్ టైటిల్ వేటలో ఉన్న పంజాబ్ కింగ్స్ అదరగొడుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ సేన ఘన విజయం సొంతం చేసుకుంది. ఆల్‌రౌండ్ షోతో లక్నో సూపర్ జెయింట్స్‌ను 8 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. 172 పరుగుల ఛేదనలో ఓపెనర్ ప్రియన్ష్ ఆర్య(8) త్వరగానే వెనుదిరిగినా.. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(69) మరింత ధాటిగా ఆడాడు. పవర్ ప్లేలో 62-1తో పటిష్ట స్థితిలో నిలిచిన పంజాబ్ ఇన్నింగ్స్ మరింత వేగంగా సాగింది. అర్ధ శతకం తర్వాత ప్రభ్‌సిమ్రాన్ మరింత ధాటిగా ఆడాడు.



ప్రభ్‌సిమ్రన్ 110 వద్ద ఔటయ్యాక కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు జత కలిసిన ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహల్ వధేరా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపి లక్ష్యాన్ని మంచుముక్కలా కరిగించాడు. బిష్ణోయ్ వేసిన 14వ ఓవర్లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నేహల్ వధేరా 6,4, 6 తో 16 రన్స్ పిండుకున్నాడు. అవేశ్ ఖాన్ వేసిన తర్వాతి ఓవర్లో గేర్ మార్చిన శ్రేయాస్ 4, 6 బాదాడు. శార్దూల్ ఠాకూర్‌కు చుక్కలు చూపిస్తూ నేహల్ వరుసగా రెండుసార్లు బంతిని స్టాండ్స్‌లోకి పంపి జట్టు స్కోర్ 160 దాటించాడు. ఐదో బంతిని బౌండరీకి పంపగా స్కోర్ సమం అయింది. మరుసటి ఓవర్లో అయ్యర్ సిక్సర్‌తో అర్ధ శతకం సాధించి.. జట్టుకు 8 వికెట్ల విజయాన్ని అందించాడు.

### ఆదుకున్న పూరన్, బదొని

హిట్టర్లతో నిండిన లక్నో సూపర్ జెయింట్స్ పెద్ద స్కోర్ చేయలేకపోయింది. పంజాబ్ కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్(3-43) విజృంభణతో ఆది నుంచి తడబడుతూ సాగింది. పవర్ ప్లేలోనే 3 కీలక వికెట్లు కోల్పోయిన జట్టును నికోలస్ పూరన్(44), ఆయుష్ బదొని(41)లు ఆదుకున్నారు. పంజాబ్ స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొంటూ లక్నో స్కోర్‌బోర్డును ఉరికించారు. అర్ధ సెంచరీకి ముందు పూరన్ ఔటైనా.. అబ్దుల్ సమద్(27)తో కలిసి బదొని సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో, పంత్ సేన నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేయగలిగింది.

# ప్రపంచ కప్ గెలవడమే నా టార్గెట్

## టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ మంగళవారం కీలక ప్రకటన చేశాడు. 2027 వనేడే ప్రపంచ కప్ ఆడటం గురించి కీలక అప్‌డేట్ ఇచ్చాడు. తన తదుపరి ప్రధాన కెరీర్ గోల్ గురించి తెలిపాడు. ప్రపంచ కప్ గెలవడమే తన ముందున్న టార్గెట్ అని ఒక షో సందర్భంగా విరాట్ కోహ్లీ తన లక్ష్యాన్ని రివీల్ చేశాడు. తదుపరి వన్డే ప్రపంచకప్ గెలవాలని తాను చూస్తున్నానని చెప్పుకొచ్చాడు విరాట్ కోహ్లీ ప్రకటనపై సర్వత్రా చర్చ జరుగుతోంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఓ ప్రైవేట్ ఈవెంట్ మీ తదపరి లక్ష్యం ఏంటి.. అసలేం చేయబోతున్నారు.. పెద్దగా ఏమైనా ప్లాన్ చేస్తున్నారా.. అని అడిగిన ప్రశ్నకు విరాట్ కోహ్లీ స్పందించాడు. వన్డే వరల్డ్ కప్ తదుపరి ఎడిషన్ 2027లో దక్షిణాఫ్రికాలో జరగనుంది. 2023లో జరిగిన వన్డే ప్రపంచ కప్ ను గెలుచుకోవడానికి భారత్ తీవ్రంగా ప్రయత్నించింది. కానీ ఫైనల్ లో ఓటమిని చవిచూసి రన్నరప్ గా మిగిలిపోయింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ లో ఓటమి పాలైంది. ఈ ఎడిషన్ లో 11 మ్యాచ్ లలో 95.62 సగటుతో రికార్డు స్థాయిలో 765 పరుగులు సాధించినందుకు కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా ఎంపికయ్యాడు. కోహ్లీ మూడు సెంచరీలు, ఆరు అర్థ సెంచరీలు చేశాడు. అయితే ప్రతిష్ఠాత్మక గౌరవం లభించినప్పటికీ ఫైనల్ లో భారత్ ఓడిపోయిన తర్వాత కోహ్లీ తీవ్ర నిరాశకు గురయ్యాడు. మ్యాచ్ తర్వాత జరిగిన ప్రదర్శన సమయంలో కూడా మాట్లాడలేదు. అప్పటి నుంచి సీనియర్ ద్వయం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను తదుపరి ప్రపంచ కప్ వరకు వన్డేలు ఆడటం కొనసాగిస్తారా అని అభిమానులు అంచనాలు వేస్తున్నారు. అయితే ఇటీవల ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజయం 2027 ప్రపంచకప్ వరకు విరాట్, రోహిత్ లు తమ కెరీర్ ను కొనసాగించడానికి దాదాపు మార్గం సుగమం చేసింది. టోర్నమెంట్ లో కోహ్లీ మరోసారి మంచి ఫామ్ లో కనిపించాడు. పాకిస్థాన్, ఆస్ట్రేలియాలపై మ్యాచ్ విన్నింగ్ నాక్స్ ఆడాడు. రోహిత్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరు వన్డే ప్రపంచకప్ వరకు ఆడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్న కోహ్లీ

## సిడ్నీ సిక్సర్ ఫ్రాంచైజీ అధికారిక ప్రకటన




**సిడ్నీ:** క్రికెట్ డొమెస్టిక్ లీగ్‌ల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రేజ్ వేరు. ఈ లీగ్‌లో ఆడేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఆసక్తి కనబరుస్తారు. వేలంలో తమ పేరును నమోదు చేసుకుంటారు. అయితే మన ఆటగాళ్లు మాత్రం ఇతర దేశాల డొమెస్టిక్ లీగ్‌ల్లో ఆడడం చాలా అరుదు. కానీ, టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్నట్లు ఓ ఫ్రాంచైజీ అఫీషియల్‌గా పోస్ట్ షేర్ చేసింది. క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా దేశవాళీ టోర్నీ బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో సిడ్నీ సిక్సర్స్ జట్టుకు రెండేళ్లపాటు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఏంటీ? విరాట్ బిగ్‌బాష్‌లో ఆడుతున్నాడా? నమ్మశక్యంగా లేదా? అవును ఈ విషయాన్ని స్వయంగా సిడ్నీ సిక్సర్ ఫ్రాంచైజీనే అధికారికంగా ప్రకటించింది. తమ సోషల్ మీడియాలో 'వెల్‌కమ్ కింగ్ కోహ్లీ' అంటూ పోస్ట్ షేర్ చేసింది. దీంతో విరాట్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. 'వెల్‌కమ్? విరాట్' అంటూ అక్కడి అభిమానులు సైతం కామెంట్ చేస్తున్నారు. ఇక ఐపీఎల్‌లోనే కాకుండా బిగ్‌బాష్ లీగ్‌లోనూ విరాట్ బ్యాటింగ్ చూడవచ్చని సంబర పడిపోతున్నారు. కానీ, ఇది నిజం కాదు. ఏప్రిల్ 1 సందర్భంగా సదరు ఫ్రాంచైజీ అభిమానులను ప్రాంక్ చేసింది. 'ఏప్రిల్ ఫూల్స్?' చేసినట్లు అసలు విషయం చెప్పింది. అయితే సిడ్నీ సిక్సర్స్ మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఈ పోస్ట్ పెట్టింది. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ట్రెండింగ్‌లోకి దూసుకొచ్చింది. నెటిజన్లు, అభిమానులు విరాట్?కు ఆ ఫ్రాంచైజీతో అగ్రిమెంట్ ఎప్పుడు జరిగిందోనని ఇంటర్నెట్?లో తెగ వెతికేశారు. కానీ, ఈ పోస్ట్ చేసిన దాదాపు ఐదు గంటల తర్వాత ఆ ఫ్రాంచైజీయే 'ఏప్రిల్ ఫూల్స్?' చేశామంటూ అసలు మేటర్ రివీల్ చేసింది.

# వివాదానికి ముగింపు

- హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్ అధ్యక్షతన ఉప్పల్ స్టేడియంలో సమావేశం
- సన్‌రైజర్స్‌కు పూర్తిగా సహకరిస్తామన్న హెచ్‌సీఏ
- 10 శాతం టికెట్లను కాంప్లిమెంటరీ పాస్‌లుగా ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీకారం
- సమావేశానికి దూరంగా హెచ్‌సీఏ అధ్యక్షుడు
- సమస్య పరిష్కారంతో సీఎం రేవంత్, ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యానికి ధన్యవాదాలు




**హైదరాబాద్ స్పోర్ట్స్:** ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్‌తో తలెత్తిన సమస్యలు పరిష్కారమయ్యాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రకటించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రతినిధులతో మంగళవారం చర్చలు జరిపి ఈ వివాదానికి ముంగిపు పలికామని తెలిపింది. ఐపీఎల్ 2025 మ్యాచ్‌ల ఫ్రీ పాస్‌ల విషయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్, హెచ్‌సీఏ మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఫ్రీ పాసుల కోసం హెచ్‌సీఏ తమను వేధిస్తుందని సన్‌రైజర్స్ మేనేజర్ రాసిన మెయిల్ మీడియాకు లీకవ్వడం తీవ్ర చర్చనీయాంశమైంది. చివరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో హెచ్‌సీఏ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మంగళవారం హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్ అధ్యక్షతన మంగళవారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సమావేశ వివరాలతో పాటు వివాదం ముగిసిందని సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్-హెచ్‌సీఏ సంయుక్తంగా మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేశాయి. 'హెచ్‌సీఏకు వ్యతిరేకంగా మీడియా వేదికగా వచ్చిన వార్తల నేపథ్యంలో సన్‌రైజర్స్ ప్రతినిధులతో హెచ్‌సీఏ సమావేశం నిర్వహించింది. ఉప్పల్ మైదానం వేదికగా జరిగిన ఈ సమావేశంలో కిరణ్, శరవణన్, రోహిత్ సురేష్‌లు పాల్గొన్నారు.

### హెచ్‌సీఏకు 3900 కాంప్లిమెంటరీ పాస్‌లు..

ఈ సందర్భంగా బీసీసీఐ నిబంధనల మేరకు స్టేడియం కెపాసిటీలో 10 శాతం టికెట్లను కాంప్లిమెంటరీ పాస్‌లుగా ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ అంగీకరించింది. సంప్రదాయం ప్రకారం స్టేడియంలోని ప్రతీ కేటగిరిలో 10 శాతం టికెట్లు కేటాయించాలని హెచ్‌సీఏ చేసిన ప్రతీపాదనకు ఎస్ఆర్‌హెచ్ సీఈఓ షణ్ముగం టెలిఫోన్ ద్వారా అంగీకరించారు. ఈ లెక్కన హెచ్‌సీఏకు 3900 కాంప్లిమెంటరీ పాస్‌లు వస్తాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు పూర్తిగా సహకరిస్తామని హెచ్‌సీఏ పేర్కొంది. ఈ సమావేశంలో హెచ్‌సీఏ-ఎస్ఆర్‌హెచ్ మధ్య నెలకొన్న సమస్యలన్నింటికీ పరిష్కారం లభించింది. ప్రేక్షకులకు మంచి సౌకర్యాలు కల్పించేందుకు హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్ కలిసి పనిచేస్తుంది.'అని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు దూరంగా ఉన్నారు. ఈ గొడవ సద్దుమణిగిందని ఆయన ట్వీట్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రోహిత్ బ్యాటర్‌గా రాణించాలి

## ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్


**ముంబై:** ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ తొలి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజయం పొందిన తర్వాత ఆదివారం సొంతగడ్డ ముంబైపై తొలి మ్యాచ్ ఆడిన ముంబై.. కోల్ కతా నైట్ రైడర్స్ పై ఎనిమిది వికెట్లతో ఘన విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో పది నుంచి ఆరో స్థానానికి ఎగబాకింది. ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ (63 నాటౌట్), అరంగేట్ర బౌలర్ అశ్వనీ కుమార్ (4 వికెట్లు)తో సత్తా చాటి టాప్ ఫర్మార్లుగా నిలిచారు. దీంతో 116 పరుగులకు ఆలౌటైన కేకేఆర.. కేవలం 117 పరుగుల టార్గెన్ ను ముంబై ముందుంచింది. అయితే ఈజీ టార్గెట్ ను ఛేజ్ చేయడంలో ముంబై బ్యాటర్ రోహిత్ శర్మ చెలరేగుతాడనకుంటే దాదాపు బంతికో పరుగు చొప్పున చేసి 13 పరుగులకే ఆలౌటయ్యాడు. తాజాగా ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ .. రోహిత్ శర్మ వైఫల్యాలపై ఘాటుగా స్పందించాడు. అక్కడ రోహిత్ ప్లేస్ లో ఎవరైనా ఉన్నట్లయితే ఆ ఆటగాడిని తప్పించేవారని పేర్కొన్నాడు. గత సీజన్ నుంచి ముంబై టీమ్ లో కేవలం బ్యాటర్ గా మాత్రమే రోహిత్ ఆడుతున్నాడు. కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యాకు పగ్గాలను టీమ్ మేనేజ్మెంట్ అప్పగించింది. ఇక ఈ సీజన్ లో రోహిత్ దాదాపు గా ఇంపాక్ట్ సబ్ గా బరిలోకి దిగుతున్నాడు. సీనియర్ రోహిత్ ఇచ్చే ఆరంభాలతోనే జట్టు పుంజుకుంటుందని పేర్కొన్నాడు. తను ఇంపాక్ట్ సబ్ గా బరిలోకి దిగుతుండటంతో కనీసం తన సారథ్య సలహాలను కూడా జట్టు అవసరం పడటం లేదని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇండియన్ వన్డే, టెస్టు జట్టు కెప్టెన్ గా రోహిత్ శర్మ వ్యవహరిస్తున్నాడు.

# ధనుష్ డైరెక్టర్‌లో రామ్‌చరణ్..?





దక్షిణాది చిత్రపరిశ్రమలో స్టార్ హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ధనుష్. నటుడిగా, గాయకుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నాడు. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ హీరోకు విపరీతమైన ఫ్యాన్ పాలోయింగ్ ఉంది. అలాగే హిందీలోనూ పలు సినిమాలతో అలరించాడు ధనుష్. తుళ్లువతో ఇలామై సినిమాతో హీరోగా తెరంగేట్రం చేసిన ధనుష్.. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాలతో అడియన్స్ ముందుకు వచ్చాడు. హీరోగానే కాకుండా కంటెంట్ ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇన్నాళ్లు తమిళంలో వరుస సినిమాల్లో నటించిన ధనుష్.. ఇటీవలే సార్ సినిమాతో నేరుగా టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇటీవలే జాబిలమ్మ నీకు అంత కోపమా సినిమాతో దర్శకుడిగా మరో సక్సెస్ అందుకున్నాడు. తాజాగా మరో సినిమాను రూపొందించేందుకు సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తుంది. జాబిలమ్మా నీకు అంత కోపమా సినిమా తర్వాత ధనుష్, అజిత్ హీరోగా ఓ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వినిపించాయి. అయితే దీని గురించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా ధనుష్ కొత్త సినిమా గురించి మరో క్రేజీ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. ధనుష్ తెరకెక్కించే కొత్త సినిమాలో హీరోగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించనున్నట్లు టాక్. ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు రామ్ చరణ్. ఇటీవలే గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన చరణ్.. ప్రస్తుతం పెద్ది చిత్రంలో నటిస్తున్నాడు. డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ధనుష్ దర్శకత్వంలో చరణ్ నటించనున్న సినిమాపై క్యూరియాసిటి నెలకొంది. వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమా గురించి త్వరలోనే అప్డేట్స్ రానున్నాయట. ప్రస్తుతం ధనుష్ కుబేర, ఇడ్లీ కడై చిత్రాల్లో నటిస్తున్నాడు. అలాగే 'తేరే ఇషాక్ మైన్' అనే హిందీ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో కృతి సనన్ ప్రధాన పాత్రలో నటిస్తుంది.



## మళ్లీ ప్రభాస్‌తో దిశాపటాని

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొన్ని నెలలుగా రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు డార్లింగ్. ఇదిలా ఉంటే.. డార్లింగ్ సరసన మరోసారి ఛాన్స్ కొట్టేసింది బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ. ఇప్పటికే ప్రభాస్ తో కలిసి ఓ సినిమాలో నటించి మెప్పించింది దిశా పటానీ. కొన్నాళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో సరైన హిట్టు కోసం ఎదురుచూస్తున్న ఈఅమ్మడుకు.. ఇప్పుడు ప్రభాస్ సరసన వరుస ఆఫర్స్ వస్తున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా దిశా పేరు మారుమోగుతుంది. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన దిశా పటానీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని హైలెట్ అయ్యింది. ఆ తర్వాత వరుణ్ తేజ్ సరసన లోఫర్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. కానీ ఈ సినిమా ప్లాప్ కావడంతో ఆమె బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ అక్కడే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. చాలా కాలం తర్వాత ఇటీవల నాగ్ అశ్విన్ తెరకెక్కించిన కల్కి చిత్రంలో ప్రభాస్ జోడిగా కనిపించింది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో మరోసారి పాపులర్ అయ్యింది. ఇక ఇప్పుడు మరోసారి ప్రభాస్ సరసన కనిపించనుందట. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో డార్లింగ్ నటిస్తున్న సినిమాలో ఇమాన్వీ కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మరో హీరోయిన్ దిశా పటానీ కనిపించనుందని అంటున్నారు.

## శ్రీలీలకు నిరాశను కలిగించిన రాబిన్‌హుడ్



తెలుగులో వరుస హిట్లతో అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల. బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ గా దూసుకుపోయింది ఈ ముద్దుగుమ్మ. ధమాకా సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ సినిమాలో తన ఎనర్జిటిక్ డ్యాన్సులతో అదరగొట్టింది. కానీ ఆ తర్వాత ఈ అమ్మడు ఖాతాలో అదే స్థాయిలో హిట్టు రావడం లేదు. కొన్నాళ్లుగా ఆమె చేస్తున్న ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడుతూనే ఉన్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్?ట్రార్టినరీ మ్యాన్ ఇలా శ్రీలీల నటించిన అన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను నిరాశపరుస్తున్నాయి. ఆ తర్వాత వచ్చిన గుంటూరు కారం సినిమాతో ఓ హిట్ పడింది. కానీ ఈ సినిమా శ్రీలీలకు అంతగా క్రేజ్ రాలేదు. ఇక గుంటూరు కారం సినిమా తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న శ్రీలీల.. ఇప్పుడు రాబిన్ హుడ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఈ సినిమా ఇటీవలే థియేటర్లలో రిలీజ్ రాగా.. మిశ్రమ స్పందన వచ్చింది. ఈ సినిమాతో శ్రీలీలకు మరోసారి నిరాశే ఎదురయ్యింది. నిజానికి ఈ మూవీలో ముందుగా రష్మిక చేయాల్సింది. కానీ డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో ఆమె స్థానంలోకి శ్రీలీల వచ్చింది. దీంతో ఇప్పుడు ఈ అమ్మడు ఖాతాలో మరో ప్లాపు వచ్చి చేరింది.



## శోభితకు బంపరాఫర్

### తమిళ దర్శకుడు సినిమాలో అవకాశం

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463